క్లుప్తంగా

తప్పనిసరిగా పొదుపు చేసుకోవాలి

లక్ష్మణచాంద: ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కొంత సొమ్మును పొదుపు చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిర్పెల్లి గ్రామంలో సోమవారం ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ లావాదేవీలు, పొదుపు పథకాలు, బీమా, ఎఫ్‌డీలను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

ఖానాపూర్: హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన మాదిగల విశ్వరూపసభలో ఎస్సీ వర్గీకరణపై కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రధాని చెప్పడంపై బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధాని ప్రకటనను స్వాగతిస్తూ ఆదివారం పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తా వద్ద వారు ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రితీశ్ రాథోడ్, నాయిని సంతోశ్, దాసరి శ్రీనివాస్, నారపాక నర్సయ్య, గంగాధర్, శ్రావణ్, రాము, రవీందర్‌రెడ్డి, సాయి, మనోజ్, పరమేశ్వర్ తదితరులున్నారు.

కుభీర్: మండల కేంద్రంలోని అన్నాభావు సాఠే విగ్రహం వద్ద ఆదివారం మాదిగ కులస్తులు ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. విశ్వరూప సభలో ప్రధాని ఎస్సీ వర్గీకరణకు మద్దతివ్వడాన్ని స్వాగతించారు. సంతోష్, నందకుమార్, దత్తాత్రి, గులాబ్, వెంకటస్వామి, డాక్టర్ గణపతి తదితరులు ఉన్నారు.

పశువులకు ఆహారంగా ధాన్యం



కేంద్రంలో ధాన్యం బుక్కుతున్న పశువులు

లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం కుప్పలు పశువులకు ఆహారంగా మారాయి. సోమవారం కాపలాదారు లేకపోవడంతో ఇంటికి వచ్చే పశువుల మంద ఒక్కసారిగా ధాన్యం కుప్పలపై పడి పంటను ధ్వంసం చేసి తినసాగాయి. వెంటనే కేంద్రం వద్ద కాపలాదారును నియమించాలని రైతులు వేడుకుంటున్నారు.

ఆరుగురిపై కేసు

నర్సాపూర్(జి): బీఆర్ఎస్ కార్యకర్తను కులం పేరుతో దూషించి, కర్రలతో దాడి చేసిన ఆరుగురు బీజేపీ కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని గొల్లమాడలో ఆదివారం బీఆర్ఎస్ ప్రచారం కోసం బూరుగుపల్లి(జి) గ్రామానికి చెందిన రాథోడ్ గోరాజి, జాదవ్ సంతోష్, జాదవ్ రమేశ్, జాదవ్ నగేశ్ వెళ్లారు. ప్రచారం ముగించుకొని జాదవ్ సంతోష్ గొల్లమాడ గ్రామ వైన్స్ వద్ద నిలిపిన బైక్ వద్దకు వెళ్లగా బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు. రాథోడ్ గోరాజి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వాహన యజమానిపై కేసు

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడలో ఆదివారం ముధోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి ఎన్నికల ర్యాలీ చేపట్టారు. ప్రచారంలో ఎలాంటి అనుమతి లేకుండా, అధిక శబ్దంతో డీజే బిగించిన వాహనాన్ని కుంటాల ఎఫ్ఎస్టీ టీమ్ ఇన్‌చార్జి కవి రాజు తనిఖీ చేశారు. ఆయన ఫిర్యాదుతో వాహన యజమాని చవాన్ సుభాష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

బీజేపీ నాయకులపై..

నర్సాపూర్(జి): విధులకు ఆటంకం కలిగించారని హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదుతో బీజేపీ నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. గొల్లమాడలో ముధోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి ఆదివారం ప్రచారం చేస్తుండగా బీజేపీ ప్రచార వాహనాన్ని ఆ పార్టీ నాయకులు రోడ్డుకు అడ్డంగా పెట్టారు. హెడ్ కానిస్టేబుల్ సాయన్న, కానిస్టేబుల్ రమేశ్‌లు వాహనాన్ని తొలగించాలని చెప్పిన వినకుండా వారి విధులకు ఆటంకం కలిగించడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆలయంలో చోరీకి యత్నం

తానూరు: మండల కేంద్రంలోని విఠలేశ్వరుని ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి చోరీకి యత్నించారు. ఎస్సై సందీప్ కథనం ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి ముఖానికి గుడ్డ కట్టుకుని ఆలయ తాళం పగలగొట్టి చొరబడ్డాడు. అమ్మవారి గుడి తాళం పగులగొట్టేందుకు చేసిన ప్రయత్నం విఫలమై తిరిగి వెళ్లిపోయాడు. సోమవారం ఉదయం గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై సంఘటన స్థలానికి చేరుకుని సీసీ ఫుటేజీలను పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు దొరకకపోవడంతో డాగ్‌స్క్వాడ్‌లు రప్పించి తనిఖీ నిర్వహించారు. సర్పంచ్ విఠల్, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలో లక్ష్మీపూజ చేస్తున్న చిన్నారులు



కుంటాల: కల్లూరులో టపాసులు కాలుస్తున్న ఓ కుటుంబం

దీపావళి సంబురాలు

జిల్లావ్యాప్తంగా ఆదివారం దీపావళి సంబురాలు అంబరాన్నంటాయి. లక్ష్మీదేవి కటాక్షించాలని కోరుతూ వ్యాపారులు దుకాణాల్లో, మహిళలు ఇంటి వద్ద పూజలు చేశారు. ఉద్యోగ, ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్లి నవారు స్వగ్రామాలకు వచ్చి కుటుంబసభ్యులతో సందడిగా గడిపారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు దీపాలు వెలిగించి బాణసంచా కాలుస్తూ సంబురాలు చేసుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్



లక్ష్మణచాంద: పొట్టపెల్లిలో..



ఖానాపూర్‌లో పూజలు చేస్తున్న కుటుంబసభ్యులు

మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపించాలి

- నిర్మల్ అభ్యర్థి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: అభివృద్ధిని చూసి మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపించాలని ఆ పార్టీ నిర్మల్ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో పట్టణంలోని 100 మంది మెకానిక్‌లు, సారంగాపూర్, నర్సాపూర్ (జి) మండలాలకు చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేశ్, అల్లోల గౌతమ్‌రెడ్డి, తిరుపతిరెడ్డి ఉన్నారు.

లక్ష్మణచాంద మండలం నుంచి..

లక్ష్మణచాంద: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు సోమవారం నిర్మల్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. లక్ష్మణచాంద మండల బీజేవైఎం సభ్యుడు పుట్ట రవి, వడ్యాల్ వార్డు సభ్యులు బొచ్చు లక్ష్మి, పుట్టి లక్ష్మితోపాటు గ్రామ మహిళలు, పార్పెల్లికి చెందిన వడ్డెర కులస్తులు, మండల కేంద్రానికి చెందిన రాకింగ్ స్టార్, శ్రీరామ్ యూత్ సభ్యులు 40 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి సురేందర్‌రెడ్డి, కన్వీనర్ కృష్ణారెడ్డి, డీసీసీబీ వైస్‌చైర్మన్ రఘునందన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, రజనీకాంత్, వికాస్‌రెడ్డి, పండరి, మోహన్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నాయకుల ప్రచారం..

నిర్మల్‌రూరల్: మండలంలోని లంగాడాపూర్, తలువేద, వెంగ్వపేట్, చిట్యాల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి వి.సత్యనారాయణగౌడ్, ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ పడకండి రమేశ్‌రెడ్డి, విజయ్, భోజన్న, నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.



సోన్: న్యూవెల్మల్‌లో ప్రచారం చేస్తున్న దివ్యారెడ్డి

ఐకేరెడ్డి కుటుంబసభ్యుల ప్రచారం..

సోన్: మండలంలోని న్యూవెల్మల్, సిద్దులకుంట, గాంధీనగర్, లోకల్‌వెల్మల్ గ్రామాల్లో సోమవారం ఇంద్రకరణ్‌రెడ్డికి మద్దతుగా వారి కుటుంబసభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి కోడలు దివ్యారెడ్డి, కూతురు పల్లవి, ఇతర కుటుంబసభ్యులు, బీఆర్ఎస్ నాయకులు ఐకేరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ అధ్యక్షులు మోహినొద్దీన్, ఆనంద్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తోట సాయన్న, రాజేశ్వర్, ఉస్కేల లత శ్రీనివాస్, కరుణ కిరణ్‌రావు, సవితపోశెట్టి, గంగామణి భూమేశ్, నర్సయ్య, సురేశ్‌యాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌లో బీజేపీని గెలిపించాలి

- ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి

మామడ: నిర్మల్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపునకు కృషి చేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మహేశ్వర్‌రెడ్డి నివాసంలో మండలంలోని పొన్కల్ గ్రామ సర్పంచ్ భూమేశ్వర్ బీజేపీలో చేరారు. మహేశ్వర్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. బాపురెడ్డి తదితరులున్నారు.

మామడ: మండలంలోని పొన్కల్ గ్రామంలో బీజేపీ అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి భార్య కవితారెడ్డి ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, నాయకులు కోంద్ర రాజారెడ్డి, రాజేశ్వర్, రవి, రమేశ్ ఉన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నగేశ్, సాయిరెడ్డి, రవి, గంగన్న, రాజన్న, నర్సారెడ్డి, హరీశ్, శివలింగం, రాజుతోపాటు రాయల్ ఫ్రెండ్స్ యూత్, శివసేన యూత్, గరుడకింగ్స్ యూత్, గంగపుత్ర సంఘ సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు ఎంపీపీ అడ్వాల పద్మ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అడ్వాల రమేశ్, సర్పంచ్ ముత్యంరెడ్డి, ఎంపీటీసీ నర్సారెడ్డి, భూపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రంజిత్, రాజేశ్వర్, నర్సారెడ్డి, రాంరెడ్డి, మహేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



మామడ: బీజేపీలో చేరిన వారితో మహేశ్వర్‌రెడ్డి

సోన్: మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో వ్యాప్తంగా సోమవారం బీజేపీ నాయకులు ముత్కపల్లి నరేశ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షులు కాంతి రవి, మామిడాల సంతోష్, శ్రీనివాస్‌వర్మ, రంజిత్, పోశెట్టి పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకే కవాతు

తానూరు: అసెంబ్లీ ఎన్నికల వేళ శాంతిభద్రతల పరిరక్షణకే పోలీసుల కవాతు నిర్వహిస్తున్నట్లు ముధోల్ సీఐ వినోద్ అన్నారు. ఆదివారం మండలంలోని కోలూరు గ్రామంలో సీఐ ఆధ్వర్యంలో 50 మంది పోలీసులు వీధుల్లో కవాతు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొడవలకు దిగి కోర్టుల చుట్టూ తిరగవద్దని ప్రజలకు సూచించారు. ఎస్సై సందీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మామడ: మండలంలోని దిమ్మదుర్తి, మామడ గ్రామాల్లో సోమవారం సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా సోన్ సీఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల వేళ అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామాల్లో పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎస్సై శ్రీకాంత్, రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.



తానూరు: కోలూరులో సీఐ వినోద్, సిబ్బంది

లక్ష్మణచాంద: మండలంలోని బోరిగాం, ఒడ్డెపెల్లి గ్రామాల్లో సోమవారం సోన్ సీఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బీఎస్ఎఫ్ జవాన్లు కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఎస్సైలు శ్రీకాంత్, రవీందర్, సిబ్బంది, బీఎస్ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. పట్టణ సీఐ ఎల్. శ్రీను ఆధ్వర్యంలో జుల్ఫికర్ గల్లి, గాంధీగంజ్ తదితర ప్రాంతాల్లో బలగాలు కవాతు చేపట్టాయి. శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజల్లో భరోసా కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ తెలిపారు.

17న నిరుద్యోగుల సమావేశం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలో జిల్లా నిరుద్యోగ వేదిక, నిర్మల్ జిల్లా నిరుద్యోగ జేఏసీ ఆ ధ్వర్యంలో నిరుద్యోగుల సమావేశం ఈనెల 17న శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు బర్క రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగుల తరఫున నామినేషన్ వేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గ్రూప్స్, డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్, గురుకుల అభ్యర్థులు, నిరుద్యోగులు ఈ సమావేశానికి హాజరవాలని కోరా రు.

సత్ప్రవర్తనతో మెలగాలి

లక్ష్మణచాంద: నేర చరిత్ర కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్సై శ్రీకాంత్ పే ర్కొన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో రౌడీషీట్ ఉన్న వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఎస్సై వారితో మాట్లాడా రు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గొడవల జోలికి వెళ్లకుండా క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.

డీఈవో తనిఖీ

దస్తురాబాద్: మండలంలో కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సోమవారం డీఈవో రవీందర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనశాలకు వెళ్లి విద్యార్థుల ఆహారం పరిశీలించారు. ఎస్‌వో తిరుమలకు పలు సూచనలు చేశారు. అంతకుముందు విద్యార్థుల హాజరు, రికార్డులను పరిశీలించారు.

ఘనంగా భీమన్న జాతర

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో భీమన్న పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం భీమన్న గదలను గోదావరి నదికి తీసుకుపోవడంతో ప్రారంభమైన జాతర సోమవారం ముగిసింది. ఆదివారం గోదావరికి తీసుకెళ్లిన భీమన్న గధలను సోమవారం ఉదయం ఆలయానికి తీసుకొచ్చారు. వాటికి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. భీమన్న వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన అగ్నిగుండం దాటారు. అగ్నిగుండం దాటితే కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. దీంతో వందల మంది అగ్నిగుండం దాటారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సర్పంచ్ ముత్యంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఏ ర్పాట్లు చేశారు. ఎంపీపీ అడ్వాల పద్మ, జెడ్పీటీసీ రాజేశ్వర్, సర్పంచ్ ముత్యంరెడ్డి, నర్సారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సతీమణి కవితారెడ్డి పూజలు చేశారు. బీజేపీ నాయకులు భూపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గోవర్ధన్, సర్పంచ్ ముత్యంరెడ్డి, ఎంపీటీసీ నర్సారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రాజేశ్వర్, గాండ్ల చిన్నయ్య, మునిపల్లి సర్పంచ్ వెంకట్‌రెడ్డి, బ్రహ్మదండి గంగాధర్, రంజిత్ తదితరులు ఉన్నారు.



అగ్నిగుండం నుంచి దాటుతున్న భక్తులు

గుస్సాడీలో వేడుకల్లో డీఆర్డీవో

పెంబి: మండలంలోని వేణునగర్ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా ఆదివాసీ గిరిజనులు ఆదివారం గుస్సాడీ వేడుకలు నిర్వహించారు. డీఆర్డీవో విజయలక్ష్మి వేడుకల్లో పాల్గొని స్థానికులతో కలిసి నృత్యం చేశారు. ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఓటు మనందరి బాధ్యతని నవంబర్ 30న ఓటు హక్కు కలిగిన వారు ఓటును వేయాలన్నారు. గుస్సాడీ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గిరిజనులకు పశువుల పాకలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిర్మల్ జిల్లా డీఆర్డీవో బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గిరిజనులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఏపీవో రాజశేఖర్, ఏపీఎం గంగారెడ్డి, టీఏలు, ఎఫ్ఏలు, పలువురు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

'ప్రలోభాలకు లొంగొద్దు'

కుంటాల: ఓటు వజ్రాయుధమని.. ప్రలోభాలకు లొంగకుడా ఓటుహక్కును సద్వి ని యో గం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కవిత అన్నారు. సోమవారం మండలంలోని విఠాపూర్ గ్రామంలో ఓటుహక్కుపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఎల్‌వో సురేఖ, ఎఫ్ఏ సుదర్శన్, కారోబార్ లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన

ఖానాపూర్: పట్టణంలోని ప్రెస్‌భవన్‌లో సోమవారం 233, 238 బూత్‌ల పరిధిలోని బీఎల్‌వోలు విజయలక్ష్మి, వరలక్ష్మి ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. 233 బూత్‌లోని 11వవార్డులో కొత్తగా మంజూరైనవారికి ఓటరు గుర్తింపు కార్డులను అందజేశారు. ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలని బీఎల్‌వో వరలక్ష్మి ఓటర్లకు పూలు అందించారు.

'రాజకీయ లబ్ధి కోసమే ఎస్సీ వర్గీకరణ'

భైంసాటౌన్: ఎన్నికల వేళ ప్రధాని మోదీ రాజకీయ లబ్ధి కోసమే ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తామని ప్రకటించారని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. ఆదివారం భైంసాలోని బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. హైదరాబాద్ మాదిగల విశ్వరూప గర్జనసభలో ప్రధాని ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తామని ప్రకటించడం ఎస్సీలతో రాజకీయం చేయడమేనని ఆరోపించారు. ఎస్సీల్లో అన్ని కులాలు కలిసే ఉన్నాయని.. వర్గీకరణ అవసరం లేదని పేర్కొన్నారు. గిరిధర్ జంగ్మే, ప్రసంజిత్, శ్రీనివాస్, శంకర్‌చంద్రే, రాహుల్‌దగ్డే, యశ్వంత్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

బీఆర్ఎస్ ప్రచారం అడ్డుకున్న గ్రామస్తులు

తానూరు: తమకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయలేదని మండలంలోని జౌలా(కే)లో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రచారాన్ని కొందరు గ్రామస్తులు అడ్డుకున్నారు. సోమవారం ప్రచారం చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యేతో వారు గ్రామశివారులో మాట్లాడారు. గ్రామస్తులకు బీఆర్ఎస్ నాయకులకు మాటామాట పెరిగి తోపులాట జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు వర్గాలను సముదాయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో రాగానే అర్హులందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరి చేస్తామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసన

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ గ్రామానికి ఆదివారం ప్రచారం చేసేందుకు వచ్చిన ముధోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డికి వ్యతిరేకంగా బీజేపీ శ్రేణులు, యువకులు నిరసన వ్యక్తం చేశారు. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు వచ్చి ఇరువర్గాలను చెదరగొట్టారు. ఎస్సై రవీందర్ ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వగా కుంటాల, దిలావర్‌పూర్ ఎస్సైలు, పోలీసులు, ఎఫ్ఎస్టీ, బీఎస్ఎఫ్ బలగాలు గ్రామానికి వచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.



ఫ్లకార్డులతో బీజేపీ శ్రేణులు

పేదల ఆశల సౌధం కేసీఆర్

- ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్

ఖానాపూర్: ఇల్లులేని పేదల ఆశల సౌధం సీఎం కేసీఆర్ అని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్దకు వెళ్లగా.. కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా గెలిచాక పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. నాయకులు0 తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

జన్నారం: బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్‌లు అన్నారు. సోమవారం జన్నారం మండలంలోని పొనకల్, జన్నారం, లింగయ్యపల్లి, జువ్విగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రూ. 400లకే సిలిండర్, రేషన్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ రూ. 5 లక్షల బీమా చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పొనకల్ ఉప సర్పంచ్ శ్రీనివాసగౌడ్, భరత్‌కుమార్, రాజేశ్వర్, శంకర్, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.



ఘన స్వాగతం పలుకుతున్న కాలనీవాసులు

తెలంగాణ ఇచ్చిన పార్టీని ఆదరించండి

- నిర్మల్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరిరావు

లక్ష్మణచాంద: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని నిర్మల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచాడి శ్రీహరిరావు ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండల కేంద్రంలో భీమన్న ఆలయంలో పూజల అనంతరం చామన్‌పెల్లి, మల్లాపూర్, తిర్పెల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాలను మోసం చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని.. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గాజుల రవికుమార్, ఒడ్నాల రాజేశ్వర్, అట్ల రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, ఈటెల శ్రీనివాస్, రవి, నగేశ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని మాదాపూర్‌లో సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి కూచాడి శ్రీహరిరావు కూతురు మాధురి ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజనర్సింహారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



చామన్‌పెల్లిలో మాట్లాడుతున్న శ్రీహరి రావు

సారంగాపూర్: మండలంలోని ధని, జామ్ గ్రామాల్లో సోమవారం శ్రీహరిరావుకు మద్దతుగా ఆయన కూతురు మాధురి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బొల్లోజి నర్సయ్య, ఏనుగు ముత్యంరెడ్డి, సలీం, మారుతి, హాదీ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలన

ఖానాపూర్: మండలంలోని ఎర్వచింతల్, కోలాంగూడ, బీర్నంది గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సోమవారం ఎస్సై లింబాద్రి పరిశీలించారు. ఈసందర్భంగా కేంద్రాల పరిధిలోని సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. తాగునీరు, మరుగుదొడ్డి ఏర్పాటు చేయాలన్నారు. ఎర్వచింతల్ సర్పంచ్ గోపాల్, బీఎల్‌వో రవీందర్ తదితరులు ఉన్నారు.